సమస్యలుంటే సాక్షికి చెప్పండి
మీ సమస్యలు, ప్రజోపయోగ సూచనలు, ఇతర అంశాలను కింద ఫోన్ నంబర్‌కు వాట్సాప్ చేయండి
98490 98674
నంబర్‌ను సంప్రదించండి

అమ్మ చేతి కమ్మని రుచిలా..

ఎదుగుతున్న పిల్లలకు పౌష్టికాహారం ఎంతో అవసరం. వారి శారీరక ఎదుగుదలతో పాటు మానసిక పరిణతికి ఇది ఎంతో దోహదం చేస్తుంది. అలాగే పిల్లలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే బాగా చదవగలరు. అందుకే మధ్యాహ్న భోజన పథకంలో సమూల మార్పులు చేసి జగనన్న గోరుముద్ద పథకం ద్వారా ప్రత్యేక మెనూతో పిల్లలకు నచ్చేవిధంగా.. రోజుకో వెరైటీతో రుచిగా వండి వడ్డిస్తున్నారు. దీంతో పాఠశాలల్లో విద్యార్థులు ఎంతో ఇష్టంగా మధ్యాహ్న భోజనం తింటున్నారు. కౌమార దశలో ఉన్న పిల్లల్లో రక్త హీనత నివారణకు ఈ మెనూ దోహదపడుతుండటంతో ఈ పథకానికి జాతీయస్థాయిలో గుర్తింపు లభించడం విశేషం.

- విద్యార్థులకు 'జగనన్న గోరుముద్ద'
- పాఠశాలల్లో పకడ్బందీగా మధ్యాహ్న భోజనం
- బలవర్ధకమైన ఆహారంతో చక్కని మెనూ
- పిల్లలు, తల్లిదండ్రుల హర్షం

జగనన్న గోరుముద్ద లబ్ధిదారులు

సంవత్సరం	లబ్ధిదారులు	వెచ్చించిన మొత్తం
2019-20	4679	39,58,754
1920-21	4989	41,58,059
2021-22	5212	43,83,783
2022-23	5473	44,08,349
2023-24	5754	46,35,000
పథకం అమలుకు చేసిన ఖర్చు		రూ. 2,15,43,945


నడుపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేస్తున్న బాలికలు, అధికారులు (ఫైల్)

గాజువాక : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్నం అందిస్తున్న భోజనాన్ని రాష్ట్ర ప్రభుత్వం మరింత రుచికరంగా మార్చింది. భోజనంలో సమూల మార్పులు చేసి జగనన్న గోరుముద్ద పథకం ద్వారా ప్రత్యేక మెనూ అమలు చేస్తోంది. పిల్లలకు మేనమామగా వారి ఆరోగ్యంపై అత్యంత శ్రద్ధ చూపుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని అందించడం ద్వారా విద్యార్థులను సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. అందులో భాగంగా ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు పాఠశాలల్లో అందిస్తున్న మధ్యాహ్నం భోజనంలో అనేక మార్పులు చేసి, పౌష్టికాహారాన్ని అందిస్తున్నారు.

ప్రభుత్వం మెస్ చార్జీలు పెంచడంతో మెనూలో మార్పులు చేశారు నిర్వాహకులు. ప్రతీరోజు ప్రత్యేక మెనూతో విద్యార్థులకు ప్రొటీన్ ఫుడ్‌ను అందిస్తున్నారు. నియోజకవర్గంలో ఈ బాధ్యతను హైస్కూళ్లలో అక్షయపాత్ర ఫౌండేషన్ నిర్వహిస్తుండగా, ప్రాథమిక పాఠశాలల్లో స్వయం సహాయక సంఘాలు నిర్వహిస్తున్నాయి. దీనికోసం సెంట్రలైజ్డ్ కిచెన్‌ను అత్యంత హైజీన్‌గా ఏర్పాటు చేసి పిల్లలకు పౌష్టికాహారం అందజేస్తోంది.

ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం హాట్ పొంగల్/బిర్యానీ, మంగళవారం పులిహోర, బుధవారం వెజిటబుల్ రైస్, గురువారం లెమన్ రైస్, శుక్రవారం ఆకు కూరపప్పు, శనివారం సాంబార్, స్వీట్ పొంగల్.. ఇలా శుచీ, శుభ్రతతో రుచికరమైన, నాణ్యమైన భోజనం పెడుతుండటంతో విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వారంలో ఐదు రోజులు ఉడికించిన గుడ్డు ఉండే విధంగా ప్రభుత్వం ఆదేశాలను జారీ చేసింది. ఈ పథకం వల్ల ప్రభుత్వ పాఠశాల్లో విద్యార్థుల సంఖ్య, రోజువారీ హాజరు పెరిగిందని, డ్రాపవుట్స్ తగ్గాయని ఉపాధ్యాయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ పథకం అమలు కోసం గాజువాక నియోజకవర్గంలో ప్రభుత్వం ఈ ఐదేళ్లలో రూ.2.15 కోట్లను ఖర్చు చేసింది.

ప్రాథమిక పాఠశాలల్లో మెనూ

రోజు	ఆహార పదార్థాలు
సోమవారం	అన్నం, కోడిగుడ్డు కూర, పప్పుచారు, చిక్కీ
మంగళవారం	ఉడికించిన గుడ్డు, పులిహోర, పచ్చడి
బుధవారం	వెజిటబుల్ రైజ్, ఉడికించిన గుడ్డు, ఆలూ కుర్మా, చిక్కీ
గురువారం	లెమన్ రైస్, దొండకాయ పచ్చడి, ఉడికించిన గుడ్డు
శుక్రవారం	ఆకుకూర పప్పు, ఉడికించిన గుడ్డు, అన్నం, చిక్కీ
శనివారం	పుదీనా రైస్/మెంతి కూర రైస్, పప్పు

హైస్కూళ్లలో మెనూ

రోజు	ఆహార పదార్థాలు
సోమవారం	హాట్ పొంగల్/వెజ్ పలావ్, గ్రేవీ కర్రీ, ఉడికించిన గుడ్డు, చిక్కి
మంగళవారం	పులిహోర, దొండకాయ చట్నీ, ఉడికించిన గుడ్డు, రాగిజావ
బుధవారం	వెజిటబుల్ రైస్, ఆలూ కూర్మా, ఉడికించిన గుడ్డు, చిక్కి
గురువారం	సాంబర్ బాత్/లెమన్ రైస్, టమాటా చట్నీ, ఉడికించిన గుడ్డు, రాగిజావ
శుక్రవారం	అన్నం, ఆకు కూర పప్పు, ఉడికించిన గుడ్డు, చిక్కీ
శనివారం	ఆకు కూర రైస్, పప్పు చారు, స్వీట్ పొంగల్, రాగిజావ

భోజనం చాలా బాగుంటుంది


మా స్కూల్‌లో పెట్టే మధ్యాహ్న భోజనం చాలా బాగుంటుంది. రోజుకో వెరైటీ పెడతారు. గుడ్డు ఇస్తారు. చిక్కీలు ఇస్తున్నారు. అన్నం కూడా రకరకాల వెరైటీలతో తయారు చేసి ఇస్తున్నారు.

– పూర్ణాచారి, 7వ తరగతి

రోజుకో వెరైటీ


మా స్కూల్‌లో ప్రతి రోజు పెట్టే భోజనం రుచికరంగా ఉంటుంది. రోజుకో వెరైటీతో మాకు మధ్యాహ్నం భోజనం ఇస్తున్నారు. అన్నం, రకరకాల కూరలు, గుడ్డు, స్వీటు అన్నీ ఇస్తారు.

– హిమశ్రీ, 9వ తరగతి

రుచికరంగా ఉంటుంది


మధ్యాహ్నం భోజనం టేస్టీగా ఉంటుంది. మాకు ఎంత తినాలని అనిపిస్తే అంత తినొచ్చు. నచ్చిన కూర గాని, నచ్చిన స్వీటు గాని మళ్లీ మళ్లీ పెట్టించుకుని తింటాం.

– వర్షిణి, 8వ తరగతి



క్లుప్తంగా

ఘనంగా ఎన్‌ఐపీఎం వ్యవస్థాపక దినోత్సవం


ప్రసంగిస్తున్న స్టీల్‌ప్లాంట్ డైరెక్టర్ పాండే

ఉక్కునగరం: నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పర్సనల్ మేనేజ్‌మెంట్ (ఎన్‌ఐపీఎం) వ్యవస్థాపక దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉక్కు ఎల్‌డీసీ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన కార్యక్రమానికి స్టీల్‌ప్లాంట్ డైరెక్టర్ ఎస్.సి.పాండే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ హెచ్‌ఆర్ నిపుణులు జ్ఞానం, నైపుణ్యాలను నిరంతరం పెంపొందించుకోవాలన్నారు. గౌరవ అతిథి, మెస్సర్స్ ఈఐఎస్‌ఏఐ ఫార్మాస్యూటికల్ ప్రైవేట్ లిమిటెడ్ ఈడీ డాక్టర్ గిరీష్ దీక్షిత్ మాట్లాడుతూ హెచ్‌ఆర్ వల్ల ఉపాధి, సంతృప్తి, పదోన్నతి లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా ఏప్రిల్‌లో జరగనున్న కాన్ఫరెన్స్ బ్రోచర్‌ను విడుదల చేశారు. స్టీల్‌ప్లాంట్ జీఎం కె.వి.రావు, మెసర్స్ అజినోమోటో బయో ఫార్మా ప్రతినిధి డాక్టర్ పి.ఎస్.ఠాగూర్ ప్రసంగించారు. కార్యక్రమంలో ఎన్‌ఐపీఎం ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.

'కారుణ్య నియామకాలపై యాజమాన్యం తీరు అన్యాయం'

అగనంపూడి: స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం కారుణ్య నియామకాల విషయంలో ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని సమాచార హక్కు చట్టం ఉద్యమకర్త పట్టా రామ అప్పారావు ఆరోపించారు. అగనంపూడిలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మృతుడు, విశాఖ స్టీల్‌ప్లాంట్ అధికారి నాత్ర తాతారావు కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో హనుమంతురావు, అప్పారావు, త్రిమూర్తులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రూ.39.68 లక్షల ఆస్తిపన్ను చెల్లించిన ఐలా


జెడ్సీకి చెక్కు అందజేస్తున్న రెవెన్యూ అధికారులు

గాజువాక : గాజువాక ఆటోనగర్‌కు చెందిన ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ (ఐలా) అధికారులు జీవీఎంసీకి శుక్రవారం రూ.39,68,839 ఆస్తిపన్ను చెల్లించారు. ఈ మొత్తానికి సంబంధించిన చెక్కును రెవెన్యూ అధికారులు సీహెచ్.రామనారాయణ, ఎం.శ్రీకాంత్, ఆర్‌ఐలు సుభాన్, మోహన్, శివ తదితరులు వసూలు చేసి గాజువాక జోనల్ కమిషనర్ బి.సన్యాసినాయుడుకు అందించారు. ఆయన రెవెన్యూ అధికారులను అభినందించారు.

నడుపూరు హైస్కూల్‌కు ఎల్ అండ్ టీ వితరణ


నడుపూరు జెడ్పీ హైస్కూల్‌కు అందజేసిన కంప్యూటర్లు, కుర్చీలు

పెదగంట్యాడ: సమాజంలో కీలకమైన విద్యారంగానికి ఎల్ అండ్ టీ సంస్థ తన వంతు ప్రోత్సాహం అందిస్తోందని ఆ సంస్థ జనరల్ మేనేజర్ అతుల్ కుమార్ శ్రీవాత్సవ అన్నారు. నడుపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డైనింగ్ హాల్ నిర్మించడంతో పాటు విద్యార్థులకు కంప్యూటర్లు, కుర్చీలు, 10కేవీ సోలార్ ప్యానల్స్‌ను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పాఠశాలను దత్తత తీసుకుని మూడేళ్లుగా అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. జాయింట్ జనరల్ మేనేజర్ సుబ్బారావు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం సీఎస్సార్ నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు.కార్యక్రమంలో హెచ్ఎం రాచకొండ శ్రీనివాస్, ఎల్ అండ్ టీ జనరల్ మేనేజర్ శ్రీనివాస్, మాస్టీ ఆర్.ఆర్కే రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సాక్షి
మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సంప్రదించవలసిన నెంబరు
గాజువాక
7997958388, 9912440606

రూ.78.30లక్షలతో అభివృద్ధి పనులు

73వ వార్డులో శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాగిరెడ్డి


అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి

పెదగంట్యాడ: గాజువాక నియోజకవర్గంలోని అన్ని వార్డులను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేశామని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. 73వ వార్డులోని పలు ప్రాంతాల్లో రూ.78.30లక్షలతో చేపట్టనున్న పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నిధుల్లో రూ.48.30లక్షలతో వుడా కాలనీ వినాయక నగర్‌లోని ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణలో గల పార్కులో ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్ నిర్మించనున్నట్లు చెప్పారు. రూ.20లక్షలతో పోస్టాఫీసు పక్క రోడ్డులో సీసీ రోడ్డు, రూ.10లక్షలతో సమతానగర్ వుడా ఫేజ్-2లోని చిల్డ్రన్స్ పార్కులో ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. కార్పొరేటర్ భూపతిరాజు సుజాత అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో భూపతిరాజు శ్రీనివాస రాజు, రామకృష్ణంరాజు, గొరుసు సత్యంరెడ్డి, అండిబోయిన అప్పారావు, పైడినాయుడు, గొందేశి వెంకటరమణారెడ్డి,రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

68వ వార్డులో సీసీ రోడ్లకు శంకుస్థాపన

అక్కిరెడ్డిపాలెం: 68వ వార్డు రాంనగర్‌లో రూ.11 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే శుక్రవారం శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ పరిపాలనలో పేద ప్రజలు హాయిగా ఉన్నారన్నారు. అభివృద్ధి, సంక్షేమాలకు ప్రాధాన్యం ఇచ్చిన సీఎం జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. వైఎస్సార్ సీపీ 68వ వార్డు ఇన్‌చార్జి గుడివాడ లతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు వరదాడ వెంకట రమణ, సంద్రాన నూకరాజు, సయ్యద్ హుస్సేన్, గొంతిన సత్యవతి, అమ్మాజి, సిగటాపు శ్రీను, రవి తదితరులు పాల్గొన్నారు.

'ఉక్కు' సంకల్పానికి కేంద్రం తలవంచాల్సిందే..

కూర్మన్నపాలెం: ప్రజల సంకల్పం బలంగా ఉన్నంత కాలం విశాఖ ఉక్కు విషయంలో కేంద్ర ప్రభుత్వం ఎన్ని ఎత్తుగడలు వేసినా, చివరికి తలవంచక తప్పదని ఉక్కు పరిరక్షణ, పోరాట కమిటీ నాయకులు అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో ఆర్చి వద్ద నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలో 1128వ రోజు సంస్థకు చెందిన పలు విభాగాల కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధ్వంసకర ప్రయత్నాలకు అండగా ఉంటూ, వాటిని అమలు చేస్తున్న అధికారులకు తగిన గుణపాఠం నేర్పుతామన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం తహతహలాడుతోందని, విశాఖ ఉక్కు జోలికి వస్తే కాంట్రాక్ట్ కార్మికులు, నిర్వాసితులు, ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని అన్నారు. కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు, ఇతర కార్మికులు పాల్గొన్నారు

క్షయ నివారణపై అవగాహన ర్యాలీ

పెదగంట్యాడ: క్షయ వ్యాధిపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని అగనంపూడి టీబీ యూనిట్ సూపర్‌వైజర్ అనిల్‌కుమార్ అన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకుని అగనంపూడి టీబీ యూనిట్ ఆధ్వర్యంలో 64వ వార్డు గంగవరంలో శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు రావడం, సాయంత్రమైతే జ్వరం రావడం, ఆకలి వేయకపోవడం, బరువు తగ్గడం తదితర లక్షణాలు గుర్తిస్తే, వెంటనే దగ్గరలోని ఆస్పత్రిలో సంప్రదించాలని సూచించారు. ఈ వ్యాధి సోకిన వారు ఆరు నెలల పాటు మందులు వాడాలన్నారు.అనంతరం గంగవరం ఉన్నత పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో గంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, రమణ, చిట్టిబాబు, భూలక్ష్మి, సుజాత, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

వలంటీర్ల సేవలు అమోఘం


పురస్కారాలు పొందిన వలంటీర్లతో వైఎస్సార్‌సీపీ నాయకులు

అక్కిరెడ్డిపాలెం: వలంటీర్లు అందిస్తున్న సేవలు అమోఘమని 68వ వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి గుడివాడ లతీష్ అన్నారు. వారి సేవల గురించి ఎంత చెప్పినా తక్కువేనన్నారు. వలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా అక్కిరెడ్డిపాలెం సచివాలయ పరిధిలో సేవా మిత్ర పురస్కారం పొందిన 23మంది వలంటీర్లను అక్కిరెడ్డిపాలెం రామాలయం వద్ద శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అవ్వాతాతలకు వేకువనే పింఛన్లు ఇచ్చి వారికి ఆప్తులయ్యారన్నారు. ఏ ప్రభుత్వ పథకం వచ్చినా లబ్ధిదారుల ఇంటికి వచ్చి, ఇంటి వద్దే దరఖాస్తు చేయించి ఆ పథకం అందేందుకు కృషి చేస్తున్న సేవాతత్పరులని కొనియాడారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా సేవలు అందించారన్నారు. కార్యక్రమంలో వార్డు సచివాలయ అడ్మిన్ సెక్రటరీ ఉన్నిసా, కార్యదర్శులు బండారు శ్రీనివాస్, శాంతి రాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ సెక్యూరిటీపై అవగాహన తప్పనిసరి



సైబర్ సెక్యూరిటీపై పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

గాజువాక : ప్రస్తుత పరిస్థితుల్లో సైబర్ సెక్యూరిటీపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని డిస్ట్రిక్ట్ కన్స్యూమర్ డిస్ప్యూట్స్ రెడ్రెస్సల్ కమిషన్(డీసీడీఆర్‌సీ)-1 అధ్యక్షురాలు డాక్టర్ జి.తనూజారెడ్డి అన్నారు. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినం సందర్భంగా ఆప్రా ఆధ్వర్యంలో స్థానిక చైతన్య మహిళా కళాశాలలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. రోజు సైబర్ నేరస్తుల చేతిలో ప్రజలు మోసాలకు గురవుతున్నారని, సైబర్ సెక్యూరిటీపై అవగాహన లేకపోవడమే దీనికి కారణమని అన్నారు. కార్యక్రమంలో ఆప్రా జిల్లా కన్వీనర్ శత్రుఘ్నుడు, అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జి.ఎ.బి.నందా, సివిల్ సప్లై సర్కిల్-3 ఏఎస్‌వో కృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ చంద్ర మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల రిజిస్ట్రేషన్ పత్రాల అందజేత


రిజిస్ట్రేషన్ పత్రాలు అందుకున్న లబ్ధిదారులతో దొడ్డి రమణ


లబ్ధిదారులకు పత్రాలు అందజేస్తున్న గుడివాడ లతీష్


లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేస్తున్న ఇమ్రాన్

పెదగంట్యాడ: నిరుపేదల సొంతింటి కలను నిజం చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్‌సీపీ 76వ వార్డు నాయకుడు దొడ్డి రమణ అన్నారు. 76వ వార్డులోని నడుపూరులో 90 మంది లబ్దిదారులకు నవరత్నాలు-అందరికీ ఇళ్లు పథకంలో భాగంగా మంజూరు చేసిన ఇళ్ల రిజిస్ట్రేషన్ పత్రాలను శుక్రవారం ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

68వ వార్డులో..

అక్కిరెడ్డిపాలెం: 68వ వార్డు అక్కిరెడ్డిపాలెం సచివాలయ పరిధిలో లబ్ధిదారులకు జగనన్న ఇంటి స్థల హక్కు పత్రాలను వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జి గుడివాడ లతీష్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సొంతిళ్లు ఇవ్వడంతో పాటు శాశ్వత హక్కుదారులను చేసిన ఘనత జగన్‌మోహన్ రెడ్డికి చెందుతుందన్నారు. జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి శరవేగంగా జరిగిందన్నారు. సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. 68వ వార్డులో రోడ్లు, శ్మశానవాటికలు, మంచినీరు, డ్రైన్లు వంటి వాటిని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేశామన్నారు. రానున్న ఎన్నికల్లో గాజువాక నుంచి మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌ను గెలిపించుకుని, జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు వరదాడ వెంకటరమణ, సంద్రాన నూకరాజు, నంబారు రాజు, నేలపాటి సత్యవతి, నేలపాటి శ్యాంబాబు, సయ్యద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

66వ వార్డులో..

గాజువాక : 66వ వార్డులోని జగనన్న ఇళ్లు పథకం లబ్ధిదారులకు ఆ వార్డు కార్పొరేటర్ మహ్మద్ ఇమ్రాన్ శుక్రవారం ఇళ్ల రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలందరికీ సొంతిళ్లు ఇస్తానన్న ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి తన మాటను నిలబెట్టుకున్నారన్నారు. ఆయన్ను మరోసారి ముఖ్యమంత్రిని చేసి రుణం తీర్చుకుందామన్నారు. కార్యక్రమంలో నాయకులు పెదిరెడ్ల ఈశ్వరరావు, పేరం రామకృష్ణారెడ్డి, షఫీ, ఖాజా హుస్సేన్, గూన శ్రీనివాసరావు, సుబ్బారెడ్డి, దేముడుబాబు తదితరులు పాల్గొన్నారు.

18 నుంచి త్రిశక్తి ఆలయ ప్రారంభ వేడుకలు

కూర్మన్నపాలెం: జీవీఎంసీ 87వ వార్డు లక్ష్మీ పురంలో సుమారు రూ.1.5 కోట్లతో నిర్మించిన త్రిశక్తి ఆలయ ప్రారంభోత్సవాన్ని ఈ నెల 18 నుంచి నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు అవిరెడ్డి సూర్యనారాయణ తెలిపారు. శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 18 నుంచి 20వ తేదీ వరకు వేడుకలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఉత్సవాల్లో భాగంగా 108 కలశాలతో శోభాయాత్ర, చండీ హోమం, సారె ఊరేగింపు తదితర కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. కార్యక్రమంలో కుచ్చర్లపాటి రామరాజు, సెక్రటరీ సిరసపల్లి బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

డిజైర్ సొసైటీ చిన్నారులకు అన్న సమారాధన

గాజువాక : వైఎస్సార్‌సీపీ నాయకుడు పాము రామశాస్త్రి కుటుంబ సభ్యులు స్థానిక డిజైర్ సొసైటీలోని చిన్నారులకు శుక్రవారం అన్న సమారాధన నిర్వహించారు. తన సోదరుడు పాము సురేష్ కుమార్ వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్టు రామశాస్త్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో నాగరత్నం, మీరా, నర్మద, కాంతి కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్ ఉద్యోగిపై కేసు నమోదు


గాయపడిన రాంబాబు

ఉక్కునగరం: సహ కార్మికునిపై దాడి చేసిన సంఘటనలో స్టీల్‌ప్లాంట్ ఉద్యోగి పల్లా పెంటారావుపై స్టీల్‌ప్లాంట్ పోలీసులు కేసు నమోదు చేశారు. స్టీల్‌ప్లాంట్ పోలీసులు అందించిన సమాచారం మేరకు వివరాలివి.. స్టీల్‌ప్లాంట్‌లో బయోమెట్రిక్ అమలుపై యాజమాన్యం ఇచ్చిన ఉత్తర్వులపై గుర్తింపు యూనియన్ అధ్యక్షుడు కె.ఎస్.ఎన్. రావును ప్రశ్నించేందుకు కొంత మంది యువ కార్మికులు ఆయన నివాసానికి వెళ్లారు. అక్కడ పెంటారావును సహ కార్మికుడు రాంబాబు బయోమెట్రిక్ అంశంపై ప్రశ్నించాడు. దీంతో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. ఆగ్రహంతో రాంబాబును పెంటారావు తోయడంతో రాంబాబు పక్కన ఉన్న కాల్వలో పడిపోయాడు. ఈ సంఘటనలో రాంబాబు కాలుకు ఫ్రాక్చర్ అయింది. రాంబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ వి.శ్రీనివాసరావు తెలిపారు. ఎస్ఐ మల్లేశ్వరరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఎంపీ చొరవతో అండర్ పాస్ వంతెన

అగనంపూడి: అనకాపల్లి ఎంపీ భీశెట్టి సత్యవతి చొరవ, కృషితో లంకెలపాలెం వాసులకు రైల్వే క్రాసింగ్ వంతెన సమస్య పరిష్కారమైందని పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ అన్నారు. లంకెలపాలెం రైల్వే క్రాసింగ్ వంతెనను ఆనుకొని అండర్ పాస్ వంతెన నిర్మాణానికి ఇటీవల రైల్వే బోర్డు అధికారులు రూ.నాలుగు కోట్ల 91లక్షలు మంజూరు చేశారు. ఈ నేపథ్యంలో ఎంపీ సత్యవతిని అభినందిస్తూ లంకెలపాలెంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గ్రామస్తులు 15 సంవత్సరాల పాటు అండర్ పాస్ వంతెన నిర్మించాలని పలుమార్లు విజ్ఞప్తి చేశారన్నారు. ఇన్నాళ్లకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పెద్దల సహకారంతో ఎంపీ చేసిన ప్రయత్నాలు ఫలించాయన్నారు. కార్యక్రమంలో 85వ వార్డు కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి, 79వ వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి అప్పికొండ మహాలక్ష్మినాయుడు, నాయకులు ఇల్లపు ప్రసాద్, సుందరపు అప్పారావు, వార్డు వైఎస్సార్‌సీపీ యువజన విభాగం అధ్యక్షుడు కర్రి నరసింగరావు, నాయకులు యలమర్తి వెంకటరావు, కాతా నూకేష్, దాసరి తాతారావు తదితరులు పాల్గొన్నారు.

ఎంఎస్ఎంఈ ఆధ్వర్యంలో 'స్వచ్ఛతే సేవ'


ఆటోనగర్ బీ బ్లాక్‌లో రోడ్డు శుభ్రపరుస్తున్న పారిశ్రామిక వేత్తలు, ఎంఎస్ఎంఈ అధికారులు

అక్కిరెడ్డిపాలెం: ఆటోనగర్‌లో ఎంఎస్ఎంఈ ఆధ్వర్యంలో శుక్రవారం స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆటోనగర్ బీ బ్లాక్‌లోని ఏ- 5లోని కృష్ణ సాయి ఇంజినీరింగ్ పరిశ్రమలో నిర్వహించిన కార్యక్రమంలో ఆటోనగర్ వాసీవా, ఐలా ప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీ బ్లాక్‌లో వాసీవా అధ్యక్షుడు సజ్జా పాండురంగ ప్రసాద్, ఐలా మాజీ చైర్మన్లు వై.సాంబశివరావు, శేషగిరిరావు మొక్కలు నాటారు. రోడ్లను శుభ్రపర్చి చెత్తను తొలగించారు. ఎంఎస్ఎంఈ ఏడీ, ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ బి.ప్రభాకర్ కుమార్ పారిశ్రామిక వేత్తలతో స్వచ్ఛతే సేవ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఐలా ప్రధాన కార్యదర్శి చీకటి సత్యనారాయణ, వాసీవా కార్యదర్శి రాంప్రసాద్, కోశాధికారి పర్చూరి ప్రభాకర్, మెంబర్లు, ఎంఎస్ఎంఈ అధికారులు వీరయ్య, బేగ్, వినోద్, సుబ్బారావు, సన్యాసిరావు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్‌లో కొనసాగుతున్న బయోమెట్రిక్ గందరగోళం


డార్స్ షీట్లపై అధికారులను నిలదీస్తున్న యువ కార్మికులు

గాజువాక: బయోమెట్రిక్ అమలుపై స్టీల్‌ప్లాంట్‌లో గందరగోళం కొనసాగుతోంది. రోజుకో నిబంధనతో కార్మికుల్లో అయోమయం నెలకొని కార్మిక నాయకులపై ఒత్తిడి పెరుగుతోంది. ఈ నెల 8 నుంచి బయోమెట్రిక్ అమలు చేసి తీరాలని యాజమాన్యం ఉత్తర్వులు ఇవ్వగా బయోమెట్రిక్ వెయ్యొద్దని కార్మిక సంఘాలు పిలుపు ఇచ్చాయి. 8వ తేదీన డార్స్ షీట్లు ఇవ్వబోమని బయోమెట్రిక్ వేయాల్సిందే అధికారులు కార్మికులకు తేల్చి చెప్పారు. దీంతో అన్ని విభాగాల్లో సంబంధిత అధికారులతో కార్మికులకు వివాదాలు జరిగాయి. ఆ రోజు సాయంత్రం మళ్లీ కార్మిక నాయకులు యాజమాన్యంతో చర్చలు జరపగా మరికొన్ని రోజులు డార్స్ షీట్లు ఇస్తామని, సమాంతరంగా బయోమెట్రిక్ రిజిస్ట్రేషన్లు కొనసాగించాలని కోరారు. దీంతో వివాదం ముగిసిందని ఊపిరి పీల్చుకున్న కార్మికులకు గురువారం రాత్రి మళ్లీ కొత్త ఉత్తర్వులు తెరపైకి వచ్చాయి. శుక్రవారం ఉదయం నుంచి బయోమెట్రిక్ రిజిస్ట్రేషన్ పూర్తయి, అందులో అటెండెన్స్ తీసుకున్న వారికి మాత్రమే డార్స్ షీట్లు ఇస్తామని కొత్త నిర్ణయాన్ని వెల్లడించారు. దీంతో కార్మిక వర్గం తీవ్ర ఆగ్రహంతో కార్మిక నాయకుల ఇళ్లను ముట్టడించారు. గుర్తింపు యూనియన్ అధ్యక్షుని ఇంటికి వెళ్లగా అక్కడ ఆయన అర్ధరాత్రి వరకు అందుబాటులో రాకపోవడంతో ప్రధాన కార్యదర్శి ఇంటికి వెళ్లి అక్కడ వాగ్వాదానికి దిగారు. ఉదయం నుంచి దాదాపు అన్ని విభాగాల్లో డార్స్ షీట్లు ఇవ్వడానికి అధికారులు నిరాకరించారు. దీంతో అఖిలపక్ష కార్మిక నాయకులు శుక్రవారం ఉదయం సమావేశమై సుదీర్ఘ వాదోపవాదనల అనంతరం బయోమెట్రిక్ వద్దంటూ నిర్ణయించారు. అనంతరం వారు సీజీఎం (వర్క్స్) సోఫ్తీని కలిశారు. మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు చర్చలు కొనసాగుతూనే ఉన్నాయి.